## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 119

# మన ఆశ్రయపురము
# నీవు వత్తిడిని విడిచిపెట్టు స్థలము

## Our Place of Refuge
## The Place where you can let the pressure off

బైబిలులో ఏడు స్థలములలో ఆశ్రయపురములున్నట్లు మనము చదువుతాము. సంఖ్యాకాండము 35:1-15లో మరియు యెహోషువ 20:1-9లో పాతనిబంధనలో దరిదాపు ఆరు ఆశ్రయ పురములున్నాయి.

ఇప్పుడు, ఒక మనిషి మరొక మనిషిని బహాటముగా, ముందు నిర్ణయించుకున్న ప్రకారము అతనిని చంపినట్లైతే, అతడు తప్పిపోయియున్నాడు. అతడు ఈ స్థలమునకు రాలేదు. అయితే అతడు దానిని ఆకస్మిక సంఘటనద్వారా చేస్తే, దానిని చేయుట అతని భావము కానియెడల, అప్పుడు అతనికి అక్కడే ఒక ఆశ్రయపురము యున్నది. ఒకటి రామోతు గిలాదు యొద్ద వున్నది. మరియు నాలుగు స్థలములు, నేననుకుంటాను. యెహోషువా ఈ పట్టణమును ఆశ్రయ పురముగా వుంచియున్నాడు, ఇప్పుడు, ప్రజలు ఈ ఆశ్రయపురము లోనికి రాలేరు. అతను అనుకోకుండా ఏదైనా తప్పు చేసినట్లైతే అది చేయుట అతని భావము కానియెడల అతడు ఆశ్రయపురము యొద్దకు వచ్చి దాని ద్వారము యొద్దకు వెళ్ళవచ్చును. కావలివాడు అతడు ఎందుకు లోనికి వచ్చుచున్నాడో అతడిని అడుగుతాడు అతడు లోనికి రావటానికి ఉద్దేశ్యము ఏమిటి? అపుడు అతని యొక్క వ్యాజ్యము వాదించబడుతుంది.

మరియు గవినియొద్ద అతని వ్యాజ్యము పరిశీలించబడినపుడు మరియు ఈ మనిషి నిర్దోషిగా కనుగొనబడినపుడు, అతడు దానిని బుద్ధిపూర్వకముగా చేసియుండలేదు, అప్పుడు ఆ మనిషి ఆశ్రమపురములో వుండుటకు ఆ పట్టణములోకి తీసుకొనబడతాడు. అప్పుడు శత్రువు అతనిని పట్టుకొన లేదు. మరియు అతడు అబద్ధమాడి ఏదో తప్పుచేసి ఆశ్రయపురములోనికి వచ్చినట్లైతే, అతడు బలిపీఠము కొమ్ములను పట్టుకొనియున్నప్పటికీ, అతని శత్రువు బలిపీఠముయొద్దనుండి తిన్నగా అతనిని బయటకులాగి అతనిని చంపుతాడు. అవునండీ. ఏలయనగా అతడు దోషియై

యున్నాడు, దానిని ముందుగా నిర్ణయించుకొని యున్నాడు, మరియు అతడు శిక్షించబడాలి.

ఇప్పుడు, దానితో అక్కడకు ఒకటి వెళ్ళియున్నది. బహువా ఒకమనిషి కంగారుపడి పోతూ వుండగా, మై, బహుశా ఒక డజనుమంది అతడి వెంటపడి యున్నారు. ఎక్కడో, ప్రతి బండనొద్ద, ప్రతి కొండనొద్ద, ప్రతి పొదనొద్ధ, శత్రువులు అతనిని పట్టుకొనుటకు సిద్ధముగా యున్నాడు. అతడు ఎంతో కంగారుగా యున్నారు. అప్పుడతడు ఒక్కసారి ఆ పట్టణము లోనికి రాగానే, అతడు ఒత్తిడిని విడిచిపెట్టగలడు. అతడు సురక్షితముగా యుంటాడు. అతడు బాగుంటాడు. కారణమేమిటంటే అక్కడ అతనికి ఒక స్థలము సిద్ధపర్చబడియున్నది. ఆ నిర్దోషియైన మనిషి కొరకు దేవుడు సిద్ధపరిచిన మార్గము, చంపబడుటకు కాదు, అతడు చంపబడకుండా మినహాయింపుకు వచ్చును, కారణమేమనగా అతడు దానిని అనుకోకుండా చేసి యున్నాడు.

ఇప్పుడు, ఒకవేళ దానిని చేయుట అతని భావమైతే, అతడు ఆ పరిస్థితులకు నిల బడాలి. కానీ అతడు బుద్ధిపూర్వకముగా దానిని చేసినట్లైతే అతనికి ఏ అవకాశము లేదు.

ఈ దినమున అక్కడ రెండువర్గాల ప్రజలున్నారు. నేను దానిని చెప్పవచ్చునా! ఈ దినమున ప్రపంచంలో అక్కడ కొందరు స్త్రీలు మరియు పురుషులు వున్నారు, నిజముగా వారు చేయుచున్న ఈ కార్యములను చేయుట వారికి యిష్టము లేదు. ఈ దినమున లోకములో అక్కడ కొందరు స్త్రీలు మరియు పురుషులు వున్నారు, వారికి పాపంచేయుట ఇష్టంలేదు. నేను వారికొరకు చింతిస్తాను. ఏ తప్పు చేయుట వారికి ఇష్టంలేదు, అయినా వారు దానిని చేస్తారు. వారు దానిలోనికి నెట్టబడతారు. ఇప్పుడు, సరియైనదానిని చేయగోరు. ఆ మనిషికి అక్కడ ఒక స్థలమున్నది. ఒత్తిడిని విడిచిపెట్టుటకు అక్కడ ఒక స్థలం వున్నది. అది సత్యము, అయితే కొందరు దానిని గూర్చి ఏమీ లెక్కచేయరు.

ఇప్పుడు నీవు సరియైన దానిని చేయగోరినట్లైతే ఈరాత్రి నేనెంతో సంతోషంగా నీకు దానిని చెప్పుటకు ఇష్టపడుతున్నాను. అక్కడ నీకు ఒక ఆశ్రయపురము యున్నది: అది యేసుక్రీస్తుయై యున్నాడు. తప్పుచేయుటకు నీవు ఇష్టపడక పోయినట్లైతే, శత్రవువు

నీవెంట పడినట్లైతే అప్పుడు అక్కడ ఒక తప్పించుకునే మార్గం వున్నది: మరియు ఆ తప్పించుకునే మార్గము యేసుక్రీస్తుయై యున్నాడు. అక్కడ ఒక స్థలం వున్నది నీవు అక్కడకి వచ్చి నీ యొక్క ఆవిరిని విడిచిపెట్టవచ్చు. కానీ నీవు పాపంచేయగోరుటకు ఇష్టపడినట్లైతే మరియు దేవుడు నీకు ఇష్టంలేనపుడు, అపుడు ఎక్కడో శత్రువు నిన్ను దాటివేస్తాడు. నీవు క్రీస్తులోనికి రాలేవు, కారణమేమనగా అదిచేయుట నీకు ఇష్టంలేదు.

పాతనిబంధనలో ఒకమనిషి లోనికి వచ్చినపుడు మొదటి విషయమేమనగా, అతడు తన సొంత స్వేచ్ఛాయుతమైన సమ్మతిపై లోనికి రావలసియున్నది. మరియు ఆ మార్గము లోనే నీవు క్రీస్తులోనికి రావలసియున్నావు..

మరొక విషయము, నీవు అక్కడయుండగా నీవు తప్పక తృప్తిచెందాలి. నీవు ప్రతి రోజూ ఆ చుట్టూ ప్రేశాడుచూ, ఏడుస్తూ, "నేను ఇక్కడి నుండి బయటకు వెళ్ళిపోతే. మంచిది, నేను ఇక్కడినుండి బయటకు వెళ్ళిపోతే మంచిది". అప్పుడు వారు నిన్ను బట నెట్టివేస్తారు, నీవు ఇష్టపూర్వకముగా తప్పక అక్కడ నిలిచియుండుటకు ఇష్టపడాలి. అది తప్పక నీవు ఆ పట్టణములో వుండుటకు వెళ్ళియున్నట్లుగా వుండి యుండాలి.

ఆలాగుననే నీవు క్రీస్తులోనికి వచ్చినపుడు, నీవు లోకం వైపునకు తిరిగి చూడలేవు. బైబిలు చెప్పియున్నది "నాగటి మీద చేయివేసి వెనుకకు చూచువాడు నాకు పాత్రుడు కాదు" (లూకా 9:62). ఇప్పుడు అక్కడే క్రైస్తవులని పిలువబడిన అనేకులు తమ పొరపాటు చేస్తారు. చూడండీ, వారు దున్నుచున్నట్లుగా నటిస్తారు, అయితే మార్గంగుండా మొదటిగా వచ్చునది ఏమనగా, దానిగూర్చి వారు బ్రద్దలై పోతారు.

వారే మరొకరి సేవను అనుకరణ చేయువారు, వారు దానికొరకు పిలువబడ లేదు. చివరగా అది బ్రద్దలు కాబోవుచున్నది. నీవు తప్పక దేవునిచేత నిర్ణయించబడిన వాడిగా యం. అది తప్పక దేవుడై యుండాలి, ఏదో కరచాలనం చేయుటకాదు, లేక ఏదో పట్టింపులతో కూడిన కథకాదు, కానీ అది క్రీస్తు రక్తపు ఆధారము మీదకి అది వచ్చుచున్నది. మరియు అది దేవుడు యేసుక్రీస్తు ద్వారా చేసిన కార్యమునందు నీ విశ్వాసమై యున్నది. అట్లుకానియెడల నీవు ఎక్కడో బ్రద్దలైపోతావు, చూడు అది

సమయము అంతటిగుండా వత్తిడిని నిర్మించుచున్నది, మరియు అది త్వరగా బ్రద్దలై పోతుంది.

ఆ మనిషి ఆశ్రయపురములో తప్పక నిలిచి యుండుటకు ఇష్టపడాలి. అతడు సణుగులు చేస్తు దానిలోపలికి వెళ్ళలేదు. అతడు తప్పక అక్కడ నిలిచియుండుటకు పడాలి, దానిగూర్చి ఏవిధమైన సణుగులు వుండరాదు. బయటకు అతడు చనిపోయాడు: లోపల అతడు సురక్షితముగా యున్నాడు.

మంచిది, నీవు ఒక క్రైస్తవుడివి కానట్లైతే ఇక్కడున్న ప్రజలకు నేను ఒక విషయాన్ని చెప్పగోరుచున్నాను, నేను ఆ ఆశ్రయపురమునకు “31” సం॥ల క్రితము వచ్చియున్నాను. మరియు సోదరుడా, ఎన్నడూ బయటకు వెళ్ళుట నాకు ఇష్టములేదు. ఓ, నేను క్రీస్తులోనికి వచ్చియున్నాను నేను ఎదురుచూసిన సమస్తము అక్కడ వున్నది. బయటకు వెళ్ళుట నాకు ఇష్టంలేదు. నేను ప్రతిరోజు ప్రార్ధన చేస్తాను, ఓ. దేవా, నేను ఇక్కడ ఎంతో సంతోషంగా వున్నాను. నన్ను ఇక్కడ వుండనియ్యి. ఈ స్థలమును విడిచిపెట్టుట నాకు యిష్టంలేదు, మరియు ఆయన ఎన్నడూ నన్ను విడువదని నాకు తెలుసు. నిన్నును ఆయన ఎన్నడూ విడువడని నాకు తెలుసు. ఒత్తిడి బాగా ఎక్కువైనపుడు, అది దానిని చేసినపుడు అపుడు ఆయనే మనము బయటకు వెళ్ళు ద్వారము. కాబట్టి దీనిగూర్చి మనం ఏమియూ చింతించ వలసిన పనిలేదు.

నీవు అంతా ఒత్తిడితో నింపబడి యున్నట్లైతే, మరియు నీవు ఎటు వెళ్ళు చున్నావో నీకు తెలియకపోయినట్లైతే, మరణము తరువాత నీకు ఏమి సంభవించ బోవుచున్నదో నీవు ఎరుగకపోయినట్లైతే– నీకు తెలుసా, ఒక దినమున నీవు చనిపోవ బోవుచున్నావు, నీవు తప్పక చనిపోవాలి– అలాగైతే ఇప్పుడు విషయం ఏమనగా క్రీస్తులోనికి ఆశ్రయపురము లోనికి రమ్ము. మరియు ఒత్తిడిని విడిచిపెట్టుము. ఒకేసారిగా దానిని పరిష్కరించుము. ఏమి సంభవించినప్పటికీ లెక్కకాదు, క్రీస్తు మన ఆశ్రయముయై యున్నాడు. మరియు

మనము ఆయన యొద్దకు వచ్చినపుడు మన ఒత్తిడిని విడిచిపెట్టగలము. దానిగూర్చి నీవుచింతించుచున్నట్లు మర్చిపోవచ్చును, “మంచిది, నేను చనిపోయి నట్లైతే నీకు ఏమిసంభవించబోవుచున్నదీ? నీ భార్యకు ఏమి సంభవించి బోవుచున్నది?

నీ భర్తకు ఏమిసంభవించబోవుచున్నది? నా పిల్లలకు ఏమి సంభవించ బోవుచున్నది?" కేవలము క్రీస్తు.

లోనికి రమ్ము, మరియు ఒత్తిడిని విడిచిపెట్టుము. లేదు, ఆయన మనకి సమస్తమును యిచ్చియున్నాడు. క్రీస్తుద్వారా అన్నియూ మనవే. కాబట్టి ఒత్తిడిని విడిచిపెట్టుము.

ఎవరైనా నీకు ఒక మిలియన్ డాలర్స్ యిచ్చినట్లైతే: అది ఒత్తిడిని పెంచుతుంది. నీవు ఒక సంఘములో చేరవచ్చు, అది యింకను ఒత్తిడిని పెంచుతుంది, కారణమేమనగా వారు సరియైయున్నారని మరియు బాప్టిష్టువారు తప్పని మెథడిస్టువారు అంటారు. మరియు బాప్టిష్టువారు "వారు తప్పు మరియు మేమే రైటు" అంటారు. కాబట్టి అది ఎక్కువ ఒత్తిడిని పెంచుతుంది. కారణమేమనగా నీవెక్కడ నిలబడి యున్నావో నీకు తెలియదు.

కానీ నీవెన్నడైనా క్రీస్తులోనికి వచ్చినట్లైతే నీవు ఒత్తిడిని విడిచిపెట్టగలవు, అపుడు అదంతయూ సమాప్తమవుతుంది: అది సరిగ్గా పరిష్కరించబడుతుంది. అది దేవుడు సిద్ధపర్చిన సురక్షితమైన స్థలము. అక్కడ దేవుడున్నాడు, "యెహోవా నామము బలమైన దుర్గము, నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును". (సామెతలు 18:10).

వ్యాధి సమయములో, వ్యాధి తాకినపుడు, వైద్యుడు ఇలా అంటాడు "దానిగూర్చి అక్కడ నేను చేయదగినది ఏదియూలేదు", ఒత్తిడిని పెంచుకోవద్దు; ఒత్తిడిని విడిచిపెట్టుము. నీ సంఘకాపరిని పిలువుము. ఆయన నీ తలపైన నూనె రాసి ప్రార్థించనిమ్ము! విశ్వాస సహితమైన ప్రార్థన రోగిని స్వస్థపర్చును. ఒత్తిడిని విడిచిపెట్టండి. చూడండి?

ఆయన మన ఆశ్రయ దుర్గమై యున్నాడు, నీవు ఈ ఆశ్రయ దుర్గములో యుండగా నీకు కావలసిన దేనికైననూ నీకు తప్పక హక్కు వున్నది. ఆ ఆశ్రయములో. మరియు క్రీస్తే మన ఆశ్రయమైయున్నాడు, మరియు నీకు అవసరమైన సమస్తము ఆయనలో వున్నది. ఆమెన్! రోగంతో వున్నపుడు ఒత్తిడిని పెంచుకోవద్దు: ఒత్తిడిని విడిచిపెట్టుము.

నీవంటావు, "మంచిది, నేను ఆశ్చర్యపడతాను బ్రెన్హామ్ సోదరుడా". నీవు తిరుగు లాడవద్దు, నీవు కేవలము ఒత్తిడిని విడిచిపెట్టుము. నీ వ్యాజ్యమును దేవునికి అప్పగించుము మరియు అది అంతయూ సమాప్తమైపోవునట్లుగా వెళ్ళుము. ఒత్తిడిని పెంచుకోవద్దు: ఒత్తిడిని విడిచిపెట్టుము. "మంచిది, నీవంటావు, బ్రెన్హామ్ సోదరుడా! నాకెంతో చింతగా యున్నది. నాకు అర్ధమవుటలేదు...." ఒత్తిడిని విడిచిపెట్టుము! ఆమెన్! ఆశ్రయపురములో నీ చింతను ఆయన తీసుకొని యున్నాడు. కాబట్టి నీవు దానిని కలిగియుండవలసిన పనిలేదు. నీ చింతలన్నియూ ఆయన మీదవేయుము. ఏలయనగా ఆయన నిన్ను గూర్చి చింతించు చున్నాడు (1 పేతురు 5:7) నీయొక్క చింతలను గూర్చి నీవు కలతపడవద్దు; అది ఆయన పనియైయున్నది.

నేను కొన్ని సంవత్సరముల క్రితము పది సెంట్ల షాపులో ఒక స్త్రీని కలుసుకున్నాను. ఆమెకు దరిదాపుగా 60 సంత్సరములు వుంటాయి. కానీ 30 సంవత్సరములవలె కనపడింది, నేనన్నాను, "సహోదరీ, నీవు దానిని ఎలా చేయగలిగావు? ఆమె అన్నది, "నేను క్రీస్తునొద్దకు వచ్చినపుడు నాకు 12 సంవత్సరములు... మరియు నేను కూర్చుని దీనిని గూర్చి ఆలోచించాను. ఇతర మతముల గూర్చి నేను చదివియున్నాను, కానీ నేను నిజమైనదానిని కనుగొన్నపుడు...." ఆమె అన్నది. "నేను క్రీస్తునొద్దకు వచ్చి, నా వ్యాజ్యమును, నా ఆత్మను, నా సమస్తము ఆయన యొద్దకు తీసుకెళ్ళాను", మరియు ఆమె అన్నది. "అప్పటినుండి నేను ఏ చింతనూ కలిగియుండలేదు". అన్నది, "ఇప్పుడు, నా ఇబ్బందు లన్నింటిపట్ల ఆయన శ్రద్ధ వహిస్తానని నీకు వాగ్దానము చేసియున్నాడు". మరియు అన్నది, "దానిని చేయుటకు ఆయన తగినంత పెద్దవాడు కానియెడల, దానిని చేయుటకు నేను తగినంత పెద్దదానిని కాదని నేను ఎరుగుదును; కాబట్టి దానిగూర్చి చింతించుట వల్ల ఉపయోగం ఏమిటి," చూడండీ? అది అంతే! క్రీస్తు నీ చింతలన్నిటినీ తీసుకుంటానని వాగ్దానము చేసియున్నాడు. నీ చింతలు ఆయన మీద వేయుము. కాబట్టి నీవు దేనిగూర్చి చింతపడుతున్నావు? చింత ఒత్తిడిని నిర్మిస్తుంది: ఒత్తిడి పేలిపోతుంది. కాబట్టి నీ చింతలన్నిటినీ ఆయన మీదవేసి చింతించుట మానుము. మంచిది!

"బాగున్నది. నీవంటావు నేను దానిని ఎలా చేయగలను?" కేవలము ఆయన వాగ్దాన మునమును నమ్ముము, ఆయన దానిని చేస్తానని వాగ్దానము చేసియున్నాడు. మరణ సమయములో సహితము మరణదూత గదిలోనికి వచ్చినపుడు... "ఓ, బ్రెన్హామ్ సోదరుడా, నీకు తెలుసా నాకు భయంగా వుంటుంది" ఓ, లేదు ఓ వద్దు! నీవు ఆశ్రయ పురములో వున్నావు. వద్దు, వద్దు! నీవు చనిపోవటోపుచున్నావని నీవు ఎరుగుదువు: నీవు తప్పక ఎలాగైనా వెళ్ళిపోవాలి, కాబట్టి ఆశ్రయపురములోనికి రమ్ము: సురక్షితముగా వుండు, అదినిజము! నీవు ఆశ్రయపురములో వున్నంతవరకు నీవు సురక్షితముగా వుంటావు నీవు గుర్తుంచుకో ఆయన కొరకు చనిపోయాడు. ఆయన నీపట్ల శ్రద్ధవహిస్తాడు. (వత్తిడిని విడిచిపెట్టుట పేరా 67-71, 82-85, 91-104). ఎంతవరకు బ్రన్హామ్ సోదరుడా, లవొదికయా సంఘదూతకు.

అవును నిజముగా ఏదవ ఆశ్రయపురమును గురించి 2 సమూయేలు 22:2,3 వచనాలలో మనము చదువుతాము. "యెహోవా నా శైలము, నా కోట, నా రక్షకుడు; నేను నా దుర్గము ఆయనను ఆశ్రయించుదును నాకేడెము నా రక్షణ శృంగము, నా ఉన్నత దుర్గము. నా ఆశ్రయస్థానము. ఆయనే నాకు రక్షకుడు. బలాత్కారుల నుండి నన్ను రక్షించువాడవు నీవే" ద్వితీయో 33:27 లో బైబిలు ఇంకా ఎక్కువగా చెబుతుంది,

"శాశ్వతుడైన దేవుడు నీకు నివాస స్థలము నిత్యమగునుండు బాహువులు నీ క్రింద నుండును ఆయన నీ యెదుటనుండి శత్రువును వెళ్ళగొట్టి నశింపజేయు మనెను..." మరియు కీర్తన 18:1 నుండి 2 లో

"యెహోవా నా బలమా, నేను నిన్ను ప్రేమించు చున్నాను. యెహోవా నా శైలము, నా కోటు, నన్ను రక్షించువాడు. నా కేడెము, నా రక్షణ శృంగము, నా ఉన్నత దుర్గము, నా దేవుడు నేను ఆశ్రయించియున్న నా దుర్గము".

కాబట్టి ఆయన ఎన్నుకొన్నవారికి, ఆయన ఎన్నుకున్న వధువు కొరకు ఆయన సిద్ధపర్చిన ఆశ్రయపురమును బట్టి మనము దేవునిని స్తుతించాలి మరియు ఆయన్ని కీర్తించాలి. మరియు ఆశ్రయపురము ఇదివరకే ఉదహరించినట్లుగా యేసుక్రీస్తులో ఉన్నది. ఈ ఆశ్రయపురములో మాత్రమే మనము క్షేమముగాను, భద్రంగాను

ఉంటాము. ఏది సంభవించినప్పటికీ లెక్కకాదు శత్రువు ఎంత గద్దించినప్పటికీ లెక్కకాదు, పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ లెక్కకాదు, మన పంచేంద్రియములు మనకు దేన్ని చెప్పినా, దృశ్యమైన దానినుండి ఏ భావన కలిగించినా, యేసుక్రీస్తే మన ఆశ్రయ పురమై యున్నాడు, అదే దేవుడు సిద్ధపర్చినది, దెయ్యము నుండి మరియు వాడి దూతల నుండి భద్రముగా వుండుటకు గాను మనము ఆయనలో వుండవలసి యున్నది.

పరి.యోహాను 17వ అధ్యాయములో మన ప్రభువైన యేసు ఆయన ప్రార్ధనలో చేయలేదా, “వారికి నీ వాక్యమిచ్చియున్నాను. నేను లోకసంబంధిని కానట్టు వారును లోక సంబంధులు కారు గనుక లోకము వారిని ద్వేషించును! నీవు లోకములో నుండి వారిని తీసుకొనిపొమ్మని నేను ప్రార్ధించుటలేదు గాని దుష్టుని నుండి వారిని కాపాడుమని ప్రార్ధించు చున్నాను”, (పరి. యోహాను 17:14,15).

ప్రభువైన యేసుయొక్క ప్రార్ధనను తండ్రి విన్నాడని మరియు వింటాడని మనము నమ్ముదామా? అవును. క్రీస్తులో దేవుడు తన్నుతాను ప్రత్యక్షపర్చుకున్నాడు (2 కొరింధీ 5:19). మరియు ఆయనే తన సొంతవారిని భద్రపరుచుటకుగాను ఆయనే స్వయముగా వారికి భద్రతగా మారాడు.

“నా దాగుచోట నీవే, శ్రమలోనుండి నీవు నన్ను రక్షించెదవు విమోచనా గానములతో నీవు నన్ను ఆవరించెదవు” (కీర్తన 32:7). ఆయన గొర్రెలు, జగుత్తుపు నాదికి ముందే ఎన్నుకొనబడినవారు, వారు ఆయన స్వరాన్ని వింటారు, మరియు ఆయన వారిని ఎరుగును, మరియు వారు ఆయనను వెంబడిస్తారు. ఆయన చేతులలోనుండి ఎవరును వారిని తీసుకొనలేరు (యోహాను 10:27 – 30). వారు చెడునుండి, అతీతమైన దుష్టశక్తుల నుండి, సాతాను సంబంధమైన ఆధిపత్యము నుండి అంధకార సంబంధమగు ఈలోక నాధులనుండి, ఆకాశమండల మందున్న దురాత్మల సమూహము నుండి మనము భద్రపరచబడియున్నాము (ఎఫెసీ 6:12). ఏలయనగా దేవునిమూలముగా పుట్టినవాడు (అంతరంగ పురుషుడు) దేవునిచేత భద్రపరచబడతాడు, మరియు దుష్టుడు అతన్ని ముట్టుకొనడు, (1 యోహాను 5:18).

అందుచేత, సోదరుడా, సోదరీ, మనము బలమైన దుర్గములోనికి పారిపోదాము! (సామెతలు 18:10). మనలను మనము ఆయనకు లోపర్చుకొని,

మననుండి మనము బ్రద్దలై మరియు ఆయన ఆత్మలోనికి, సజీవమైన ఆయన వాక్యంలోనికి వచ్చి దానిలో నిలిచియుందాము మరియు ఒకవేళ దెయ్యము మన తలంపుల ద్వారా లేక మనసుల ద్వారా మనలను మోసగించి గ్రుడ్డివారుగా చేస్తున్నట్లైతే, మనము చూసేవాటిలో, వినే వాటిలో, స్పృశించే వాటిలో, అది దేవుని వాక్యం పట్ల అవిశ్వాసంతో వున్నప్పుడు మాత్రమే సంభవించగలదు? అపుడు మనం ప్రభువు నొద్దకు, చిందించబడిన యేసుక్రీస్తు రక్తములోనికి మనము తిరిగి రావాలి. మనకొరకు చిందించబడిన ఈ ప్రశస్తరక్తమును మనము లోతైన కృతజ్ఞతతో మరియు అప్పగించుటలో దానిని నాది అని మనము చెప్పినపుడు, అది ప్రతి పాపంనుండి మనలను కడుగునని మనము ఎరుగుదుము (1 యోహాను 1:7, 9).

నీతికరణము ద్వారా, శుద్ధీకరణము మరియు పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము ద్వారా మనము ఈ ఆశ్రయపురములోనికి వస్తాము, యేసుక్రీస్తులోనికి, ఆయన ఆత్మలోనికి, యింకను అది అదృశ్యమైన రాజ్యమైయున్నది. ఈ నూతనమైన మరియు సజీవమైన మార్గము మనలను అతిపరిశుద్ధ స్థలములోనికి నడిపిస్తుంది, ఈ పరలోకపు స్థలములలో నికి నడిపిస్తుంది. (ఎఫెసీ 2:4, 9), ఈ బండలోనికి, ఈ బలమైన దుర్గము లోనికి కేవలము క్రీస్తుయేసు యొక్క రక్తము ద్వారా మాత్రమే నడిపిస్తుంది. (హెబ్రీ 10:19,22). మనము సమస్తమును రక్తము క్రింద వుంచినపుడు, మనసొంత ఇష్టములన్నిటినీ, మన కోర్కెలన్ని టినీ మన పోరాటములన్నింటినీ వీటన్నింటినీ మనము ఒప్పుకొని పశ్చాత్తాపపడినపుడు, దేవునియొక్క ఆత్మ ఒక ఆనవాలుగా మనలోనికి వస్తుంది, అదేమనగా మన మారుమనస్సు, దేవునిపట్ల మన ఒప్పుదల, గొర్రెపిల్ల రక్తమునందలి మన విశ్వాసము, అంగీకరించబడి యున్నవని మనము ఎరుగుదుము. అపుడు మనము ఆశ్రయపురములో, క్రీస్తుయేసులో వున్నాము.

అవును. ఆయన మన బండయైయున్నాడు. ఆయన పని పరిపూర్ణమైయున్నది. ఆయన మార్గములన్నియూ సంపూర్ణములైనవి. (ద్వితీ 32:4) అపుడు మనదేవుడు ఆశ్రయ దుర్గమైయున్నాడనీ, తన శాశ్వతములైన హస్తములు మన క్రింద పెట్టియున్నాడని మనము నిర్ధారించుకొనవచ్చును. (ద్వితీ 33:27). ఈ బండపై మనము విక్రమించవచ్చును, ఆయన వాగ్దానములపై మనము విశ్రమించవచ్చును, ఆయన బయలుపర్చబడిన వాక్యముపై విశ్రమించవచ్చును. ఆయన ప్రేరేపించబడిన

వాక్యముతో మనలను మనము లెక్కించుకుందాము, దానిని మనం గట్టిగా పట్టుకుందాం, మన నిజజీవితమును ఆయన యొక్క వాక్యపు వరుసలోనికి తెద్దాము, ఏలయనగా మనము దానిలో భద్రముగా, దాచిపెట్టబడి యుంటాము! ఆయన మనకు వాగ్దానము చేసియున్నాడు" "ఆపత్కాలమున ఆయన తన పర్ణశాలలో నన్ను దాచును తన గుడారపుమాటున నన్ను దాచును; బండపై ఆయన నన్ను స్థిరపర్చును", (కీర్తనలు 27:5).

ఇది ఎంత మహిమకరమైనది! ఆయన తన వాక్యమును మనకు బయలుపరచు చుండగా మనము దీనిని అనుభవించగలము!. ఆయన ఈ బండపై మనలను వుంచి యున్నాడు. ఆ బండ ఆయన్ని గూర్చిన ఆత్మసంబంధమైన ప్రత్యక్షతయై యున్నది - మరియు ఆయన వాక్యమై యున్నాడు. అపుడు శత్రువుకు అందని వారమవుతాము, పాతాళలోక ద్వారములు ఈ బండను జయించలేవు, ఈ ఆత్మ సంబంధమైన ప్రత్యక్షత (మత్తయి 16:16,18) అవును. ఆయన పరిశుద్ధాత్మ- ఏలయనగా ఆయన బయలుపర్చు వాడు మనలను బండలోనికి నడిపించువాడు, మనకంటె ఎత్తుగా వున్న ప్రత్యక్షపతలోనికి నడిపిస్తాడు. మనము మన జన్మభూమికి వస్తాము; అదే పరిశుద్ధాత్మ, శత్రపు యొక్క దేశమును మనవెనుక ఎంతో దూరముగా మనము విడిచిపెడతాము, మనము సురక్షితము గాను, ఎంతోదూరముగా వుంటాము. దెయ్యము వాడు కోరుకున్ననూ కనీసము వాడు మనలను కనుగొనలేదు! మనము క్రీస్తులో దాచబడియున్నాము. క్రీస్తుద్వారా దేవునిలో దాచబడియున్నాము. పరిశుద్ధాత్మతో ముద్రించబడి యున్నాము. "నా ప్రాణము తల్లడిల్లగా భూదింగతముల నుండి నీకు మొఱ్ఱపెట్టుచున్నాను.

నేను ఎక్కలేనంత యెత్తయిన కొండపైకి నన్ను ఎక్కించుము నీవు నాకు ఆశ్రయముగా నుంటివి. శత్రువు యెదుట బలమైన కోటగా నుంటివి" (కీర్తనలు 61:2,3)

Spiritual Building Stone No. 82 from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany

There's Coming one with a messagethat's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).

Daniel Kattupalli
(P.O) Kuntamukkala, (Via) Mylavaram.
Krishna Dist, A.P., Pin-521 230.
Cell: 96033 51718.

(Firal Print Decembar 2016, 1000 coples